## బాల్ బ్యాడ్మింటన్ క్రీడ కనుమరుగు కాకుండా చూడాలి



వీవీ రమణతో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు

గణపురం, మార్చి 31 : బాల్ బ్యాడ్మింటన్ క్రీడ కనుమరుగవకుండా చూడాలని బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీవీ రమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో సబ్ జూనియర్స్ సీనియర్స్ క్రీడలు జరుగగా వాటిని పరిశీలించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను ప్రోత్సహించకపోవడంతో క్రీడాకారులు గ్రామాల వరకే పరిమితమవుతున్నారన్నారు. భూపాలపల్లి జిల్లాలో సుమారు 15 గ్రామాల్లో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్ క్రీడాకారులు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ ఆడడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీరందరినీ ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి, సాంబయ్య, రవిని అభినందించారు. సీనియర్ క్రీడాకారులు అయోధ్య శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్‌కుమార్, టీ రవి, పీ రవి, మోటపోతుల చందర్‌గౌడ్, మామిడిశెట్టి రవీందర్, శివశంకర్, అంజద్, సతీశ్, మల్లేశ్, సదయ్య, రాజయ్య, వెంకన్న, స్వామి పాల్గొన్నారు.

## విరమణ ఉద్యోగులకు సన్మానం



రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, మార్చి 31 : సింగరేణి భూపాలపల్లి ఏరియా ఇంజినీర్ పీ రామకృష్ణారెడ్డి, కేటీకే 8వ గనిలో అండర్ మైన్స్‌లో 25 ఏండ్లుగా పని చేస్తూ రిటైర్డ్ అయిన లాలయ్యను జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, కేటీకే 8వ గని మేనేజర్ భానుప్రసాద్, ఏరియా అధికారులు వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థకు వారు చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రతి కార్మికుడు రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఏరియా అధికారులు సంఘం అధ్యక్షులు వెంకట రామ రెడ్డి, ఏజెంట్ 1 గ్రూప్ జే వెంకటరమణ, ఏజీఎం జ్యోతి, కేటీకే ఓసీ-3 ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, డీజీఎం సివిల్ రవి కుమార్, ఏరియా రక్షణ అధికారి జీఎల్ ప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడిదల సమ్మయ్య, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ కుడుదల శంకర్, నాయకులు విజేందర్, రాజేశ్ పాల్గొన్నారు.

**లైన్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం**

మొగుళ్లపల్లి : సబ్‌స్టేషన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కొండేటి సుధాకర్‌ను సోమవారం డీఈ పాపిరెడ్డి సన్మానించారు. విద్యుత్ రంగంలో 30 ఏండ్లుగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సుధాకర్ దంపతులకు పూల మాలలు వేసి సన్మానించారు. ఏడీ సందీప్‌పాటిల్, మండల ఇన్‌చార్జి ఏఈ సంజయ్, ఐఎన్‌టీయూసీ 327 జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య, జిల్లా నాయకులు నిమ్మల మల్లేశం, జక్కు రాజేందర్, టీఆర్‌వీకేఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌నాయక్, లైన్‌మెన్లు సత్యం, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్‌కు ఏఎస్పీ సన్మానం



ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం, మార్చి 31 : గ్రూప్ 1లో 105వ ర్యాంకు సాధించిన మండలకేంద్రంలోని ఆకులవారి ఘనపూర్‌కు చెందిన దైనంపల్లి ప్రవీణ్‌కుమార్‌ను ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సన్మానించారు. సోమవారం ప్రవీణ్‌కుమార్ తన స్నేహితులతో వెళ్లి ఏఎస్పీని కలిశారు. ప్రవీణ్‌కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవితేజ, దైనంపల్లి ప్రకాశ్, పాల్గొన్నారు.

## వనదేవతలకు పూజలు

తాడ్వాయి, మార్చి 31 : మేడారం సమ్మక్క, సారలమ్మను సోమవారం సచివాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పుట్ట దేవిదాస్, నిజామాబాద్ సెంట్రల్ ప్రిజన్ సూపరింటెండెంట్ కూన ఆనందరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి సమ్మక్క పూజారి సిద్దబోయిన స్వామి, దేవాదాయశాఖ అధికారులు స్వాగతం పలికి తల్లుల గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. వారికి పూజారి స్వామి అమ్మవార్ల వస్త్రాలతో పాటు ప్రసాదాన్ని అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం**



★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-332491

**PLOT FOR SALE**



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**WANTED HOSPITAL STAFF**

jobs Apply Now!

★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565



వాజేడు : మసీదులో ఖురాన్ బోధిస్తున్న మత పెద్ద



మంగపేట : కమలాపురంలో నల్ల రిబ్బన్లు ధరించిన ముస్లింలు



మహదేవపూర్ : కాళేశ్వరంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పురోహితుడు పవన్‌శర్మ

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

- ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ఘనంగా వేడుకలు



గణపురం : రంజాన్ వేడుకలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ఏటూరునాగారం : ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న గోవింద్ నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు

గణపురం/ చిట్యాల/ రేగొండ/ కాటారం/ మహదేవపూర్ (కాళేశ్వరం)/ టేకుమట్ల/ఏటూరునాగారం/ మంగపేట/ తాడ్వాయి/ మొగుళ్లపల్లి/ మల్హర్/ ములుగు రూరల్/ గోవిందరావుపేట/ వాజేడు/ వెంకటాపురం (నూగూరు)/ వెంకటాపూర్/కన్నాయిగూడెం, మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముస్లింలు సోమవారం వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నెల రోజులుగా నెలవంక దర్శనం మొదలు ఉపవాసాలు, ఖురాన్ పారాయణాలతో సాగిన ప్రార్థనలు ఆదివారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో ఉపవాస దీక్షలను విరమించారు. ఉదయమే మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ ప్రాముఖ్యత, ఇస్లాం, మహ్మద్ ప్రవక్త బోధనలను మత పెద్దలు వివరించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గణపురం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్త ఇమ్రాన్ ఇంట్లో జరిగిన వేడుకల్లోఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొన్నారు. చెల్పూర్ ఈద్గ వద్ద వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. చిట్యాల మండలకేంద్రంలోని మసీదులో మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రాజమహ్మద్ హాజరై మాట్లాడారు. కాటారం మండలకేంద్రంలోని ముస్లింల ఇండ్లకు మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాళేశ్వరంలో పురోహితుడు పవన్‌శర్మ ముస్లింలతో అలయ్ బలయ్ తీసుకొని మతసామరస్యాన్ని చాటారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని క్రాస్ రోడ్డులోని ఈద్గా వద్ద ముస్లింలకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, కుమ్మరి చంద్రబాబు పాల్గొన్నారు. మంగపేట మండలం కమలాపురంలో ముస్లింలు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని ఈద్గా వద్దకు వచ్చారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనార్టీలకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చినట్లు అసహనం వ్యక్తం చేశారు.

## ముస్లింల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



రంజాన్ వేడుకల్లో శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ, మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, మార్చి 31 : ముస్లింల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి చేస్తున్నదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం పట్టణంలోని సీఆర్‌నగర్ ఈద్గాలో నిర్వహించిన వేడుకలకు గండ్రతోపాటు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్‌రెడ్డి వేర్వేరుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు దుస్తులు అందజేసినట్లు గుర్తు చేశారు. వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మైనార్టీల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి చేస్తున్నదన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల, మార్చి 31 : మండలంలోని వెలంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓరగంటి సధాకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్ తల్లి ఓరగంటి భూలోకమ్మతోపాటు రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో పత్తి గింజల లారీ వ్యవసాయ కూలీలపై బోల్తా పడి మోకిడి పూలమ్మ, మోకిడి సంధ్యారాణి, నిమ్మల మొండయ్య, పెద్దంపల్లికి చెందిన చిట్యాల పోచమ్మ ఇటీవల మృతిచెందగా సోమవారం శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వేర్వేరుగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట బీఆర్‌ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణాగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఉపాధ్యక్షుడు బొడ్డు సదానంద, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, బండెల నరేశ్, ఆది రఘు, మహేశ్, తోట సాగర్, పొన్నం చంద్రయ్య, నిమ్మల స్వామి, సురేశ్, లింగంపల్లి ప్రభాకర్‌రావు, పసరుగొండ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

భూపాలపల్లిరూరల్, మార్చి : ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం ఇస్తున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో భూపాలపల్లి ఆర్డీవో రవి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మెగా జాబ్‌మేళా నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి అన్నారు. కాగా, మంత్రి మాట్లాడుతుండగా కరెంటు పోవడంతో ఆరు నిమిషాలు మైకు చేతిలోనే పట్టుకొని మాట్లాడారు. పట్టణంలో విద్యుత్ అంతరాయం ఉందని మంత్రికి ఈ విధంగా తెలిసిందని అక్కడికి వచ్చిన ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎస్‌వో రాములు, తహసీల్దార్ శ్రీనివాసు పాల్గొన్నారు.

**రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి**

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను జిల్లా స్థాయిలో సెలెక్షన్ కమిటీ ఎంపిక చేస్తుందని, ఈ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. ఇందులో అదనపు కలెక్టర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ, గిరిజన సంక్షేమ శాఖ డీటీడీవో, లీడ్ జిల్లా మేనేజర్ సభ్యులుగా, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని వివరించారు. పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించి రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు.

**సన్న బియ్యం పథకం ప్రారంభం**

రేగొండ : మండల కేంద్రంలోని రేషన్‌షాపు-1లో సన్న బియ్యం పథకాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో పలువురు బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, లింగాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఇప్పకాయల నర్సయ్య, నాయినేని సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వాజేడు శివారులో జామాయిల్ తోటలో మంటలను ఆర్పివేస్తున్న సిబ్బంది

## జామాయిల్ తోటలో మంటలు

వాజేడు, మార్చి 31 : మండలంలోని వాజేడు, జగన్నాథపురం గ్రామాల మధ్య పూసూరు అటవీ శాఖ బీట్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి పక్కన ఉన్న జామాయిల్ తోటలో సోమవారం మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు మంటలను ఆర్పివేయడంతో అడవిలోకి మంటలు ప్రవేశించకుండా ఆగిపోయాయి. ఎఫ్‌బీవో సరోజ, వాచర్ బతకయ్య ఉన్నారు.

## సహకార సంఘం పటిష్టతకు ప్రణాళికలు



మాట్లాడుతున్న సహకార సంఘం అధ్యక్షుడు

మల్హర్, మార్చి 31 : తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పటిష్టతకు ప్రణాళికలు తయారు చేసినట్లు సంఘం అధ్యక్షుడు ఇప్ప మొండయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచెర్ల సహకార సంఘం పరిధిలోని రైతులు, సభ్యులకు ఎల్పీజీ గ్యాస్ సేవలతోపాటు జన ఔషధీకరణ కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్ సేవలను త్వరలో ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలిపారు. సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మండలంలోని కొయ్యూరులో నూతన సంఘం ఏర్పాటుకు అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అలాగే, రైతులకు బంగారు ఆభరణాల మీద రుణాలు ఇచ్చేందుకు కూడా ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేసేందుకు కొన్ని గ్రామాల్లో క్లస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంఘం సీఈవో వార్షిక నివేదిక, జమ, ఖర్చులను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాశ్ రావు, డైరెక్టర్లు తిరుపతి రావు, సుంకు రామన్న, పొట్ల రాజమ్మ, సంగెం రమేష్, బానోత్ సర్వ నాయక్, కోఆప్షన్ ఎడ్ల నారాయణ, మేరుగు రాజయ్య, మేకల రాజయ్య పాల్గొన్నారు.

# నిరాదరణలో ఉద్యాన వన క్షేత్రం

- చెట్లకు కరువైన రక్షణ
- పట్టించుకోని అధికారులు



ఉద్యాన వన క్షేత్రం



2017లో మొక్కలు నాటుతున్న విద్యార్థులు(ఫైల్)

ఏటూరునాగారం, మార్చి 31 : మండలకేంద్రంలో ఐటీడీఏకు చెందిన ఉద్యాన వన నర్సరీ క్షేత్రం నిరాదరణకు గురవుతోంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పక్కనే సుమారు ఐదు ఎకరాల్లో ఉన్న ఈ క్షేత్రాన్ని గతంలో అధికారులు నర్సరీ కోసం ఉపయోగించే వారు. ఇందులో ప్రస్తుతం మామిడి, సపోట పండ్ల చెట్లతో పాటు కుంకుడు ఇతర చెట్లు ఉన్నాయి. వీటికి ఆదరణ లేకుండా పోయింది. గతంలో ఇక్కడ ఉన్న మామిడి చెట్లకు వేలం వేయడం, లీజుకు ఇచ్చేది. ప్రస్తుతం వాటిని పట్టించుకోకపోవడంతో క్రమక్రమంగా ఆక్రమణకు గురవుతున్నది. ఈ కేంద్రంలో కొందరు వ్యర్థ పదార్థాలు పడేస్తున్నారు. ఉగాది పండుగ రోజున పిల్లలు, పెద్దలు మామిడి కాయల కోసం వచ్చి కర్రలు, రాళ్లతో కొట్టి మామిడి కాయలను రాల్చారు. కొందరు పిల్లలు చెట్ల చివరి వరకూ ఎక్కడంతో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరనేది తెలియకుండా ఉంది. రాత్రి వేళ కొందరు ఇందులో మద్యం కూడా సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. గతంలో అనేక సార్లు హరితహారంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వందల సంఖ్యలో మొక్కలు నాటారు. ప్రస్తుతం ఉన్న చెట్లకు నీటిని పెట్టి కాపాడితే మామిడి, సపోట కాత వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ కేంద్రంను అధికారులు వివిధ రకాల ప్రదర్శన క్షేత్రాలకు ఉపయోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ఐటీడీఏలో హార్టీకల్చర్ విభాగంలో అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంతో కాలంగా ఇవి భర్తీకి నోచుకోవడం లేదు. దీంతో గిరిజనులకు మొక్కలు, తోటలు, ఇతరత్రా పెంపకాలపై కనీసం అవగాహన సదస్సులు కూడా నోచుకోవడం లేదు. ప్రస్తుతం ఉన్న నర్సరీ కేంద్రాన్ని అయినా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గ్రూప్ 1 ఫలితాల్లో నవీన్‌కుమార్ ప్రతిభ



గణపురం, మార్చి 31: టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దానం నవీన్ కుమార్ రాష్ట్రస్థాయిలో 28వ ర్యాంకు సాధించాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక పాఠశాలలో పూర్తి చేసి పదో తరగతి వరకు వేలేరు రెసిడెన్షియల్ పాఠశాల, హైదరాబాద్‌లో డిప్లొమా, విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ చేశాడు. తాజాగా గ్రూప్-1 ఫలితాల్లో 28వ ర్యాంక్ సాధించాడు. తల్లిదండ్రులు సమ్మయ్య, రమ ప్రోత్సాహంతో చదివానని, ప్రజలకు సేవచేయడమే తన లక్ష్యమన్నారు. నవీన్‌కుమార్‌ను ఎస్సై అశోక్, గ్రామస్తులు అభినందించారు.

## వీరభద్రవరం పెసా గ్రామ సభను రద్దు చేయాలి

వెంకటాపురం(నూగూరు), మార్చి 31 : వీరభద్రవరం పెసా గ్రామ సభను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న వీరభద్రవరంలో అధికారులు ఇసుక క్వారీ నిర్వహణకు పెసా గ్రామ సభ నిర్వహించారన్నారు. ఉదయం కనకదుర్గ సొసైటీకి ఎల్జిబులిటీ లేదని ఆడిట్ చేయించుకునే వరకు సమయం కావాలని అధికారులకు వినతిపత్రం ఇవ్వడంతో గ్రామ సభను అధికారులు వాయిదా వేశారని తెలిపారు. తిరిగి సాయంత్రం గ్రామ సభను నిర్వహించి ఏక పక్షంగా తీర్మానం చేశారని ఆరోపించారు. దానిని రద్దు చేసి మళ్లీ సభ నిర్వహించాలన్నారు. నాయకులు లక్ష్మణ్, ప్రసాదరావు, మునేశ్వర్‌రావు పాల్గొన్నారు.



గోపూజ నిర్వహిస్తున్న రైతులు

## గోఆధారిత వ్యవసాయం ఎంతో మేలు

రేగొండ, మార్చి 31 : గోఆధారిత వ్యవసాయంలో మెళకువలు పాటిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో సోమవారం జేబీడీ సొసైటీ, భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గోఆధారిత సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట గోపూజా కార్యక్రమం నిర్వహించి, రైతు పంటచేలలో సాగుబాటు చేశారు. అనంతరం తిరుపతి రావు మాట్లాడుతూ గోఆధారిత సాగు వల్ల కుటుంబ ఆరోగ్యం కాపాడుకుంటూ ప్రజలకు మంచి ఆహారం ఇవ్వవచ్చన్నారు. జేబీడీ సొసైటీ ద్వారా రేగొండ మండల కేంద్రంలో ఆహార శుద్ధ పరిశ్రమ ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటలను వినియోగదారులకు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు పున్నం రాజిరెడ్డి, రాఘవరెడ్డి, రాజేశ్వర్‌రావు, శాంతిరెడ్డి, లింగంపల్లి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.



ములుగులో కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

## రామాలయంలో కవి సమ్మేళనం

ములుగురూరల్, మార్చి 31 : ములుగులోని రామాలయంలో ఉగాది పండుగ సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్, రామప్ప సాహితీ సమితి సంయుక్తంగా కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని వీడి, ఉగాది పండుగ సందర్భంగా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవడాన్ని ఆచరించాలని పలువురు కవులు పేర్కొన్నారు. అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో కవులు కొండ్ల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాసాచారి, దుర్గం సూరయ్య, హమీద్‌తో పాటు స్థానికులు సుబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి, రాజు, పోశన్న, కుమారస్వామి, ప్రవీణ్, రాజువర్ధన్, చుంచు రమేశ్, అనిల్, లెనిన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## లక్ష్మీదేవర గుడి నిర్మాణానికి బీఆర్‌ఎస్ నాయకుల సహకారం

కన్నాయిగూడెం, మార్చి 31 : మండలంలోని బుట్టాయిగూడెంలో లక్ష్మీదేవర గుడి నిర్మాణానికి సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు సహకారం అందించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు చిన్నికృష్ణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు సుధాకర్ లక్ష్మీదేవర పూజారి గుంటి శ్రీనుకు రూ.30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ లక్ష్మీదేవర గుడి నిర్మాణాన్ని ఆర్థిక ఇబ్బందులతో చేపట్టకపోయిన విషయాన్ని జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుకు వివరించామన్నారు. ఆయన వెంటనే స్పందించి నగదును పార్టీ మండల నాయకులకు అందించారన్నారు. దీంతో ఆయనకు పూజారులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పూజారి కిశోర్, మఠం వెంకటేష్, చిలుముల రాంబాబు, కావిరి పోలయ్య, సునితారావు, వెంకటయ్య, సత్యం, రవి, చిన్న వెంకటయ్య, పెద్ద వెంకటయ్య, బంగారి, మాజీ సర్పంచ్ కావిరి పద్మ, దుర్గం నారాయణ, యూత్ నాయకులు దుర్గం రాజేశ్, కావిరి అంజన్‌రావు, బీఆర్‌ఎస్‌వీ జిల్లా నాయకుడు దుర్గం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న పుల్లూరి నాగేశ్వర్‌రావు

## 'పుల్లూరి'కి రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం

కాటారం, మార్చి 31: కాటారానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో శిక్షకులుగా పని చేస్తున్న పుల్లూరి నాగేశ్వర్‌ను రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం వరించింది. సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక రంగంలో ఆయన సేవలను గుర్తించి శ్రీ వివేకానంద సేవా సమితి వారు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం-2025ను భూపాలపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో ప్రదానం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎన్ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, ప్రముఖ యూట్యూబ్ స్టార్, హాస్యనటుడు ఆర్ఎస్ నంద, వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, కవి, రచయిత కొలుగూరి సంజీవరావుతోపాటు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.